క్లుప్తంగా

ముమ్మరంగా ఆలయ నిర్మాణ పనులు



పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లోని శ్రీలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దాతల సహకారంతో పూర్తిగా రాతితో ఆలయాన్ని నిర్మిస్తున్నట్టు ఆలయ నిర్వాహక కమిటీ వెల్లడించింది. దాతలు ముందుకొచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

సంగమేశ్వరాలయంలో ఆకాశ దీప దర్శనం



మనుబోలు: కార్తీక మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో కండలేరు ఒడ్డున ఉన్న కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో అర్చకుడు ఫణీంద్రశర్మ భక్తులకు ఆకాశ దీప దర్శనం కల్పించారు. తొలుత సంగమేశ్వరుడికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా అమరనాథ్‌రెడ్డి, మంజూష దంపతులు వ్యవహరించారు. మనుబోలులోని బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో కామాక్షిదేవికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. కామాక్షిదేవి విశేషాలంకారంలో దర్శనమిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ



కోవూరు : రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు జగనన్న గోరుముద్ద పథకం కోసం పంపిణీ చేసిన వంట పాత్రలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం నిమిత్తం వంట ఏజెన్సీలకు నాణ్యత కలిగిన వంట పాత్రలను పంపిణీ చేసిందని తెలిపారు. వంట పాత్రల వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేసి ఏజెన్సీలకు అప్పగించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, సీఆర్పీ ఉషా, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని పారదోలుదాం

మనుబోలు: ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకుని ఆ మహమ్మారిని సమాజం నుంచి పారదోలుదామని మనుబోలు పీహెచ్‌సీ వైద్యాధికారి గేయపూజిత అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మనుబోలులో వైద్యారోగ్య సిబ్బంది శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసురక్షిత లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, ఒకరు వాడిన సిరంజిలు, షేవింగ్ బ్లేడ్లు మరొకరు వాడడం ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ వివాహేతర సంబంధాలకు దూరంగా ఉండాలన్నారు. సీహెచ్‌ఓ రాజయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ అంటించుకునే వ్యాధే కాని అంటు వ్యాధి కాదన్నారు. ఎయిడ్స్ రోగులను వెలివేయవద్దని, వారికి బాసటగా నిలవాలని కోరారు. ఈ ర్యాలీలో సూపర్‌వైజర్ రమణయ్య, పీహెచ్‌ఎన్ జయశీల, స్టాఫ్ నర్స్ సుజాత, ఎఫ్ఎన్‌ఓ కవిత, హెల్త్‌అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎన్‌ఎంలు సుభాషిణి, రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ నజీమా, సిబ్బంది పాల్గొన్నారు.



మనుబోలులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

వెంకటాచలం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కసుమూరులో వైద్యారోగ్య సిబ్బంది శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కసుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రవల్లిక మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, కేవలం రక్తమార్పిడి ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని తెలిపారు. ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపరాదన్నారు. ఆయుష్ వైద్యులు బీ రవిబాబు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, హెల్త్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

విడవలూరు: ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ బీ సుజాత పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీఆర్‌ఆర్-వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్‌పై యువత అవగాహన పెంచుకుని తమవంతు బాధ్యతగా దానిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, ఎయిడ్స్ రోగులపై ఆదరణ చూపాలని కోరారు. వృక్షశాస్త్ర అధ్యాపకుడు పీ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్తులకు ఉన్న అపోహలను నివృత్తి చేయాలని కోరారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఏవీ ప్రసాద్, వైస్‌ప్రిన్సిపల్ ఎస్ మధు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొడవలూరు: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్తురాజుపాళెంలో శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి, ఎయిడ్స్‌ను ద్వేషించాలని..ఎయిడ్స్ రోగిని ఆదరించాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కళాశాల చైర్మన్ పీ గుణశేఖర్, ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ పీ రవికుమార్, పీడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.



కసుమూరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



విడవలూరు: అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ సుజాత



కొడవలూరు: నార్తురాజుపాళెంలో..

వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి



వలంటీర్లకు నియామక పత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(బుచ్చిరెడ్డిపాళెం): నూతనంగా నియమితులైన వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో నూతనంగా వలంటీర్లుగా నియమితులైన ఏడుగురికి ఎమ్మెల్యే చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వలంటీర్లు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించి అధికారుల మన్ననలు పొందాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేయాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాల అందేలా చూడాలన్నారు.

ఎన్‌ఎస్సార్ ట్రస్ట్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం

బుచ్చిరెడ్డిపాళెంలోని 14, 15, 18 వార్డుల్లో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పలువురికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. దార్ల సుమతి, మారం సతీష్‌కుమార్, ప్రసన్న, పీ శైలజ, చిరమన రాధిక, ఉదయగిరి శ్యామలమ్మ కే పద్మావతికు రూ.20వేలు చొప్పున సాయం అందజేశారు. అలాగే జంపాల తులసమ్మకు రూ.15వేలు, చంద్రగిరి మహేష్, నిమ్మలపల్లి లక్ష్మి, దేపూరు సులోచనమ్మ, పూనమల్లి పద్మ, లేబూరు సుబ్బమ్మకు రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, నాయకులు మోర్ల మురళి, విజయభాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, వైస్‌చైర్మన్ షాహుల్, ఎంపీడీఓ పెంచలశ్యామ్, తహసీల్దార్లు సుధీర్‌బాబు, పద్మజ, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కామాక్షితాయి కల్యాణం



కామాక్షితాయి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలో కొలువైన మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారి కల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. దేవదేవేరులను విశేషంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. ఆలయ చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యంనాయుడు, ఈఓ గిరికృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



కామాక్షితాయిని దర్శించుకున్న విద్యారణ్యస్వామి

జొన్నవాడలో విద్యారణ్యభారతిస్వామి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలో కొలువైన మల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి అమ్మవారిని హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

నాడు-నేడు పనులను నాణ్యతతో చేపట్టాలి

కోవూరు : మండలంలోని 43 అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి నాడు-నేడు రెండో విడత కింద రూ.138 లక్షలు మంజూరయ్యాయని ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి నాణ్యతతో పనులు చేపట్టేలా చూడాలన్నా. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మంజూరైన నిధులు సరిపోకపోతే అందుకు సంబంధించిన అంచనాలు తయారు చేసి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ-2 వై చెంచులక్ష్మమ్మ, ఎస్ఎస్ఏ ఏఈ ప్రవీణ్, సీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్నలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు.



కోవూరు: మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీహరి

'ఆడుదాం ఆంధ్రా'కు కిట్లు సిద్ధం

కోవూరు : మండలంలో ఈ నెల 10 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు సంబంధించి అన్ని రకాల క్రీడా కిట్లు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. ఇప్పటికే పోటీలకు సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అన్ని గ్రామ సచివాలయాల్లో చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 3వ తేదీలోగా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు.



నేడు పంటపాళేనికి మంత్రి కాకాణి రాక

ముత్తుకూరు: మండలంలోని పంటపాళెం గ్రామానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం ఉదయం రానున్నట్లు సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటపాళెంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు, రేపు ఓటు నమోదుకు అవకాశం

ముత్తుకూరు: మండలంలోని 57 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ప్రత్యే ఓటరు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండే వారు ప్రత్యేక శిబిరాల్లో ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోని బీఎల్వోలను సంప్రదించి ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్



మాట్లాడుతున్న కృష్ణవేణి

మనుబోలు: మండలంలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో తలెత్తే డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి మండల పరిషత్ కార్యాలయంలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తాగునీటి సరఫరా, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే కాల్ సెంటర్ 94418 71844, 90006 61037 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక శుక్రవారం పూజలు



కోవూరు : కార్తీక మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లోని కామాక్షి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీ సురేష్, ధర్మకర్తలు ఏ హనుమారెడ్డి, పీ మోహన్, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

తుపాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

విడవలూరు: తుపాన్‌పై తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తుపాన్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని తీరప్రాంత గ్రామం రామలింగాపురంలో ఎఫ్ఎల్‌డీ ఏడీ వెంకటరంగనాథ్‌బాబు, ఎఫ్‌డీ సురేష్ శుక్రవారం పర్యటించారు. తీరంలోని పరిస్థితిని గమనించి మత్స్యకారులకు సూచనలు చేశారు. సముద్రంలోకి వేటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అసిస్టెంట్ నాగరాజు, సాగరమిత్రలు స్వప్న, జ్యోత్స్న, మెరైన్ పోలీస్‌లు పాల్గొన్నారు.



తీరంలో పరిస్థితిని పరిశీలిస్తున్న అధికారులు

ఆడుదాం ఆంధ్రా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

మనుబోలు: క్రీడాకారుల్లోని క్రీడానైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా పోటీలపై పీడీలు, పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రాలో భాగంగా డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు వివిధ స్థాయిల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, మారథాన్, యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 15 ఏళ్లు నిండిన యువతీయువకులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అవగాహన కల్పించి సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ప్రసాద్, ఏఓ రవికుమార్‌రెడ్డి, ఈఓపీఆర్డీ కృష్ణవేణి, ఏపీఓ రాజమ్మ, ఏపీఎం వనజాక్షి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి

జనవరిలోగా గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

కొడవలూరు: మండలంలోని జగనన్న కాలనీల్లో వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను జనవరిలోగా పూర్తి చేయించాలని ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం ఆయన గృహ నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 208 గృహాలు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ గృహాలకు సంబంధించిన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని ప్రోత్సహించాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నందున అవకాశాన్ని అందిపుచ్చుకుని గృహ నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డీఈఓ సునీత పాల్గొన్నారు.



కొడవలూరు: ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మనుబోలు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గుండాల వజ్రమ్మ పేర్కొన్నారు. మండలంలోని వీరంపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఏపీకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సర్పంచ్ సుధాకర్‌తో కలిసి సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు ఏపీకు జగనే ఎందుకు కావాలి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని తెలిపారు. వీరంపల్లి పంచాయతీ పరిధిలో నాలుగున్నరేళ్ల కాలంలో రూ.26.65 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అందులో వివిధ పథకాల ద్వారా రూ.18.41 కోట్లను పేదల ఖాతాలకు నేరుగా బదిలీ చేసినట్లు తెలిపారు. పరోక్ష ప్రయోజనాల కింద రూ.8.41 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, మంత్రి కాకాణిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఏఏబీ చైర్మన్ జెట్టి సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని దామరమడుగు-1 సచివాలయంలో నిర్వహించిన ఏపీకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు, ఎంపీడీఓ పెంచలశ్యామ్, నాయకులు వినోద్, ప్రదీప్, నాగేంద్ర, లక్ష్మయ్య, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



కోవూరు: పోతిరెడ్డిపాళెంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొడవలూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి 33 సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం కోరారు. మండలంలోని తలమంచి సచివాలయంలో నిర్వహించిన ఏపీకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలన్న ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఎంపీపీ గాలి జ్యోతి మాట్లాడుతూ నేరుగా పేదలకు నగదు అందించిన ఏకై క ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా గడప గడపకు సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వారంతా ఒక్కసారి ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ పథకాల లబ్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాటగిరి భాస్కర్, నాయకులు ఏగూరు సురేష్, ఆత్మకూరు వెంకట సతీష్, బైనా నాగరాజ, ఏగూరు సురేష్, గాలి సునీల్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



కొడవలూరు మండలం తలమంచిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ

రూ.11.57 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

ముత్తుకూరు: నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం పొట్టెంపాడు సచివాలయం పరిధిలో రూ.11.57 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని ఉద్యానశాఖ డైరెక్టర్ దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ తెలిపారు. మండలంలోని పొట్టెంపాడు సచివాలయంలో నిర్వహించిన ఏపీకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ బందెల వెంకటరమణయ్య, సర్పంచ్ దువ్వూరు హారికరెడ్డి, దువ్వూరు కోదండరామరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

కోవూరు : రాష్ట్ర సమగ్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోతిరెడ్డిపాళెంలో నిర్వహించిన ఏపీకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ గడప గడపకు సంక్షేమ ఫలాలు చేరవేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ నరసింహులురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, సర్పంచ్ శ్రీవాణి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి జగన్‌ను ఆశీర్వదించాలి

తోటపల్లిగూడూరు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. వరిగొండ బిట్-2 సచివాలయంలో నిర్వహించిన 'ఏపీకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వంద శాతం మేర అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచే సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే దిక్సూచిగా నిలిచాయన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సుల మేరకు సంక్షేమ పథకాలను అందజేస్తే, నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందజేస్తున్నారని వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణుమోహన్‌రెడ్డి, ఖవీంద్రయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పంచ్ సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.



మనుబోలు మండలం వీరంపల్లిలో..



బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగులో..



ముత్తుకూరు మండలం పొట్టెంపాడులో..



టీపీగూడూరు మండలం వరిగొండలో..